## శ్రీ లక్ష్మీదేవి ఆండాళ్ సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో వెండి మకర తోరణం ఆవిష్కరణ



వెండి మకర తోరణాన్ని ఆవిష్కరిస్తున్న శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి స్వామి

**కీసర, జనవరి4, ప్రభాతవార్త:** దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని ఆయప్ప కాలనీలోని శ్రీ లక్ష్మీదేవి ఆండాళ్ సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం సుమారు 15 లక్షల విలువ చేసే వెండి మకర తోరణాన్ని విశాఖ శారదపీఠం శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి స్వామి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులను, గోష్టి సభ్యులను, దాతలను అభినందించారు. అనంతరం ఆలయానికి విచ్చేసిన భక్తులను స్వామి ఆశీర్వచనం చేశారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

## పల్లె దవాఖానాల కోసం జిల్లాకు ఎంఎల్‌హెచ్‌పి 30 పోస్టులు మంజూరు

### జిల్లా డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి జనవరి 4, ప్రభాతవార్త :** మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా పరిధిలోని పల్లె దావాఖానాల్లో వైద్యుల (ఎంఎల్‌హెచ్‌పి) పోస్టుల నియామకాల కోసం జిల్లాకు 30పోస్టులు మంజూరు అయినట్లు మేడ్చల్ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ పేర్కొన్నారు. వైద్యుల (ఎంఎల్‌హెచ్‌పి) నియామకాల కోసం ఈ నెల 5వ తేదీ నుంచి 7వరకు ధరఖాస్తులు మేడ్చల్ జిల్లా డిఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాలయంలో స్వీకరించటం జరుగుతుందన్నారు. వైద్యుల అర్హత ఎంబిబిఎస్, బిఎఎంఎస్ వారికి 40వేలు వేతనం, స్టాఫ్ నర్సులలో బ్రిడ్జికోర్సు (వైద్యులుగ) పూర్తి చేసిన వారికి 29,900రూపాయల వేతనాలు ఇవ్వటం జరుగుతుందన్నారు. ఆసక్తి ఉన్న వారు ధరఖాస్తులు చేసుకోవాలని ఆయన సూచించారు. 11న అభ్యంతరాలు స్వీకరణ, 12న జాబితా ప్రదర్శన, 13న నియామకానికి కౌన్సిలింగ్ జరుగుతుందని ఆయన తెలిపారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా ఎంఎల్‌హెచ్‌పి 30పోస్టులు మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు జారీ అయినట్లు ఆయన వివరించారు.

# దేవరయాంజాల్‌లో దేవాలయ భూముల కబ్జాలు

- -రేకులతో షెల్టర్ల అక్రమ నిర్మాణాల జోరు
- -శివశివానికాలనీ (మల్లన్న కాలనీ) పక్కన, చేరువలో సైతం అక్రమ నిర్మాణాలు
- -రేకులతో షెల్టర్లు, గుడిసెలు కుటీరాల అక్రమ నిర్మాణాల విస్తరణ పర్వం
- -పట్టించుకోని సంబంధిత శాఖల అధికారులు, పాలకులు

**శామీర్‌పేట, (మేడ్చల్ జిల్లా ప్రతినిధి)జనవరి 4, ప్రభాతవార్త**

దేవరయాంజాల్‌లో దేవాలయ భూములు కబ్జాలు అవుతూనే ఉన్నాయి. భూములు కబ్జాలు చేయటం అక్రమ నిర్మాణాల దందా కొనసాగుతూనే ఉంది. దేవాలయ భూములు కొందరు అక్రమార్కులకు వరంగ మారాయి. మేడ్చల్ జిల్లా శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని దేవరయాంజాల్‌లో దేవాలయ భూములకు రక్షణ (కంచె) అంటూ లేకపోవటంతో కబ్జాల విస్తరణ పలు చోట్లకు చేరుకుంటుంది. ఓ వైపు కొందరు భూములు కబ్జాలు చేస్తూ పేదల పేరిట గుడిసెలు, రేకుల ఇళ్ల పేరుతో అక్రమ నిర్మాణాల తంతూ కొనసాగి కబ్జాలు చేయటం, ఇది ఇలా ఉంటే ఇక మరో వైపు కబ్జాలు అవుతున్నాయని వాటిని అరికట్టాలని స్థానిక నాయకులు పలు సార్లు అధికారులకు ఫిర్యాదులు చేయటం కూడ జరుగుతూనే ఉంది. అయితే అధికారులు వాటిని స్పందించి తొలగిస్తామని అనటం తప్ప ఆచరణలోకి మాత్రం జరగటం రావటం లేదని వాటిని తొలగించటానికి ఎలాంటి చర్యలు తీసుకోకపోవటం జరుగుతుంది. దేవాదాయ, రెవెన్యూ, మున్సిపల్ శాఖలకు చెందిన అధికారులు అక్రమ నిర్మాణాలను చూస్తున్నా వాటిని అరికట్టటానికి అధికారులు మాత్రం స్పందించకపోవటం విడ్డూరంగ మారింది. గతంలో దేవరయాంజాల్‌లోని దేవాలయ భూములు సర్వేనెంబరు 639,640 గల వాటిలో వందలాదిగ గుడిసెలు, రేకులతో షెల్టర్లను అక్రమంగ నిర్మించుకుని కబ్జాలకు దిగారు. పలు సార్లు అధికారులకు దృష్టికి స్థానికులు ఈ విషయాన్ని తీసుకవెళ్లినా, ఫిర్యాదులు చేసినా పట్టించుకున్న దాఖలాలు లేవని స్పష్టంగ చెప్పవచ్చు. పెద్ద ఎత్తున లావాదేవీలు మధ్యవర్తులు జరిపి అక్రమ నిర్మాణాలకు తావుఇచ్చారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే మరో చోట దేవాలయ భూములు సర్వేనెంబరు 709 లోనూ శివశివానికాలనీ (మల్లన్నకాలనీ) పక్కనే కూడ అక్రమ నిర్మాణాలు



దేవరయాంజాల్‌లోని శివశివానికాలనీ (మల్లన్న కాలనీ) పక్కన అక్రమ నిర్మాణాలు రేకులతో షెల్టర్లు, గుడిసెలు వేసిన దృశ్యం

రేకులతో షెల్టర్లను, షెడ్లను నిర్మిస్తున్నారు. గతంలో ఇరవై వరకు ఉన్న రేకుల షెల్టర్ల నిర్మాణాలు దాదాపు వంద వరకు చేరుకుంటున్నాయి. రోజు రోజుకు కొన్ని వెలుస్తూనే ఉన్నాయి. అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా సంబంధిత ఆయా శాఖల అధికారులు మాత్రం పట్టించుకోకపోవటం శోచనీయమని చెప్పవచ్చు. కొందరు అధికార పార్టీ నాయకుల అండతో అక్రమార్కులు వివిధ ప్రాంతాల నుంచి వచ్చి కబ్జాలకు పాల్పడుతు ప్లాట్లుగా చూపి షెల్టర్ వేసుకోవటానికి పెద్దమొత్తంలో రూపాయలు దండుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. దేవాలయ భూములలో నిర్మించటానికి అనుమతులు లేకున్నప్పటికీ వాటిలో ప్రభుత్వ ఆదాయాలకు గండికొడుతున్నారు. దేవాలయ భూములు కబ్జాలు అవుతున్నాయని పలు సార్లు జిల్లా అధికారుల దృష్టికి తీసుకవెళ్లినా స్పందన కనిపించని పరిస్థితి ఏర్పడింది. కబ్జాల విస్తరణ కొనసాగటం, పలు చోట్లకు కూడ చేరుకోవటం జరుగుతుంది. అయితే అధికారులు స్పందించకుంటే దీనిలో కూడ రేకుల షెడ్లు (నివాసాలు), గుడిసెలు మరిన్ని పెరిగే అవకాశాలు కూడ దండుగ కనిపిస్తున్నాయి. దేవాయల భూములు కబ్జాలను అరికట్టటానికి దేవాదాయ, రెవెన్యూ శాఖల అధికారులు ఎందుకు స్పందించటం లేదో అర్థం కాకుండ ఉందని, జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు స్పందించి దేవాలయ భూముల కబ్జాలను, అక్రమ నిర్మాణాలను నిలిపివేయటానికి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. దేవరయాంజాల్‌లో గోదాముల అక్రమ నిర్మాణాలు కూడ జోరుగా సాగుతూనే ఉన్నాయి. అధికారులకు ప్రజాప్రతినిధుల కళ్లకు కనిపించినా పట్టిపట్టనట్లు వ్యవరించటం జరుగుతుందని చెప్పవచ్చు. దేవరయాంజాల్ భూములపై ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. సంబంధిత శాఖల ఉన్నతాధికారులు స్పందించకుంటే మాత్రం కబ్జాలు, అక్రమ నిర్మాణాల పర్వం కొనసాగుతుందని స్పష్టం అవుతుంది.



.దేవాలయ భూములలో అక్రమ నిర్మాణాలు షెల్టర్లను ఏర్పాటు చేసుకుంటున్న దృశ్యం



దేవాలయ భూముల కబ్జాలు, అక్రమ నిర్మాణాలు జరిగిన దృశ్యం

## అర్హులైన రైతులందరికి న్యాయం జరిగేలా కృషి చేస్తాం

### -ఎకరాకు 750గజాలు రైతులకు అందజేస్తాం
### -చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య



ఎమ్మెల్యే కాలె యాదయ్యను కలిసిన కుమ్మరిగూడ రైతులు

**షాబాద్, జనవరి 4, ప్రభాతవార్త :** భూసేకరణలో అర్హులైన రైతులందరికి న్యాయం జరిగేలా కృషి చేస్తామని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య తెలిపారు. షాబాద్ మండలంలోని కుమ్మరిగూడ గ్రామంలో సర్వే నెం.311లో గల ప్రభుత్వ భూమిని హెచ్ఎండీఏ వెంచర్ ఏర్పాటు కోసం ప్రభుత్వం ఇటీవలే రైతుల నుంచి తీసుకుంది. భూములు ఇచ్చిన రైతులకు న్యాయం జరిగేలా చూడాలని బుధవారం చేవెళ్లలోని ఎమ్మెల్యే కార్యాలయంలో స్థానిక జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ పోనమోని కేతన రమేష్‌యాదవ్, సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ నక్క శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి గ్రామస్థులు ఎమ్మెల్యేను కలిశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... కుమ్మరిగూడలో సర్వే నెం.311లో ప్రభుత్వ భూమిని హెచ్ఎండీఏ వెంచర్ ఏర్పాటుకు రైతుల నుంచి ప్రభుత్వం భూసేకరణ చేపట్టిందన్నారు. మొదటగా ఎకరాకు 500నుండి 600గజాలు రైతులకు ఇవ్వాలని అధికారులు నిర్ణయించారన్నారు. ఆ స్థలం మాకు సరిపోదని ఇంకా పెంచాలని రైతులు తమ దృష్టికి తీసుకువచ్చారన్నారు. వెంటనే జిల్లా కలెక్టర్, ఆర్డీవోలతో మాట్లాడి ఎకరానికి 750గజాల స్థలం రైతులకు ఇచ్చేలా ఒప్పించడం జరిగిందన్నారు. తన సొంత గ్రామం మాదిరిగానే చూసుకుంటున్న కుమ్మరిగూడలో ఇప్పటికే ఎన్నో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు అందించడం జరిగిందన్నారు. గ్రామస్థుల విజ్ఞప్తి మేరకు స్థలాన్ని 750గజాలకి పెంచడం జరిగిందన్నారు. త్వరలో రైతులందరికి పట్టా సర్టిపికెట్లు అందజేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో చేవెళ్ల ఆర్డీవో వేణుమాధవ్‌రావు, స్థానిక తహసీల్దార్ సైదులుగౌడ్, నాయకులు తదితరులు ఉన్నారు.

## సంచార పశువైద్య సేవలను పరిశీలించిన అమెరికా విస్కోసిస్ యూనివర్సిటీ విద్యార్థులు



పూడూర్ గ్రామంలో పశువులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలిస్తున్న అమెరికా విస్కోసిస్ యూనివర్శిటీ విద్యార్థులు

**మేడ్చల్, జనవరి 4. ప్రభాతవార్త ః** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సంచార పశు వైద్య సేవలను అమెరికా విస్కోసిస్ యూనివర్శిటీ విద్యార్థులు పరిశీలించారు. మద్చల్ మండలంలోని పూడూర్ గ్రామానికి విచ్చేసిన యూనివర్శిటీ విద్యార్థులు అక్కడ 1962 అంబులెన్స్ వాహనం ద్వారా పశువులకు అందిస్తున్న చికిత్స, అదే విదంగా పశువులకు సవచ్చే వ్యాధుల పై పరిశోధన చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ప్రోగ్రాం మేనేజర్ జాన్ షాహిద్, డాక్టర్ విఠల్, డాక్టర్ వినీతరెడ్డి, జిల్లా కో ఆర్డీనేటర్ సతీష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాడ్గుల మండల పరిషత్ సర్వసభ్య సమావేశం వాయిదా

### -నిరసన తెలిపిన సర్పంచ్‌లు -మద్దతు తెలిపిన ఎంపిటీసిలు



నిరసన వ్యక్తం చేస్తున్న సర్పంచ్‌లు, ఎంపిటిసిలు

**మాడ్గుల, జనవరి 4, ప్రభాతవార్త:** మాడ్గుల మండల పరిషత్ సర్వసభ్య సమావేశం వాయిదా పడింది. ఎంపిపి గౌరవరం పద్మారెడ్డి అధ్యక్షతన బుదవారం నిర్వహించిన సమావేశం ప్రారంభంలోనే వార్త దినపత్రికలో ఇటీవల ప్రచురితమైన కథనం అదేవిదంగ గత సమావేశంలోని తీర్మానాలపై చర్చ మొదలు పెట్టారు. ఇదిలా ఉండగా కేంద్రం 15వ ఆర్థిక సంవత్సర నిధులు విడుదల చేస్తే తమ ప్రమయం లేకుండా ఎలా డ్రా చేస్తారని, డిజిటల్ కీ ద్వార తమకు తెలియకుండా తమ సంతకాన్ని ఫోర్జరీ చేయడాన్ని బ్రాహ్మణపల్లి, మాడ్గుల సర్పంచ్‌లు పులాకంటి లక్ష్మయ్య, అంబల జంగయ్యలు ప్రశ్నించారు. సర్పంచ్‌లకు తెలియకుండా తమ సంతకాలను ఫోర్జరీ చేసిన అధికారులపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మాడ్గుల సర్పంచ్ డిమాండ్ చేశారు. అనంతరం సమావేశాన్ని బాయ్‌కట్ చేసి వెనుదిరిగారు. వారికి ఎంపిటిసి కొత్త పాండు గౌడ్ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, వివిద శాఖల అధికారులు పాల్గొన్నారు.

## యాసంగి సాగుపై ఆయకట్టు రైతులకు అవగాహన

### -తహసీల్దార్ బుచ్చయ్య

**కొడంగల్, జనవరి 4ప్రభాతవార్త**

కొడంగల్ పెద్ద చురువకు సంభదించి ఒక్క తూము ద్వారా సాగునీటిని విడుదల చేసేందుకు సధ్యమవుతుందని తహశీల్దార్ బుచ్చయ్య, డిప్యూటీ తహశీల్దార్ సురేష్‌లు అన్నారు. యాసంగి సాగుపై చెర్వు ఆయకట్టు రైతులకు బుధవారం స్దానిక తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అధికారులు పలు సలహాలు, సూచనలు చేశారు. చెరువు ఆయకట్టు రైతులు యాసంగి సాగు కోసం చెరువు నీటిని విడుదల చేయాలని అధికారులను కోరారు. ఈ సందర్బంగా తహశీల్దార్ మాట్లాడుతు చెరువుకు రెండు (కుక్కల తూము, ఎల్లమ్మ తూము) తూములుండగా నడిగడ్డ(కుక్కల తూము) ద్వారా నీటిని విడించేందుకు సాద్యమవుతుందని అధికారులు రైతులకు తెలిపారు. చేపలు జీవించేందుకు, పశువుల దాహర్తి తీర్చేందుకు చెరువులో 30శాతం నీరు నిల్వ ఉండాల్సి ఉంటుందని, మిగితా నీటిని సాగుకు అందిస్తామని తెలిపారు. కుక్కల తూము ద్వారా కాలువల ద్వారా నీటిని విడుదల చేస్తామని రైతులందరూ సహకారం అందిస్తూ సాగుచేసుకోవాలని తెలిపారు. కకార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ మధుసుదన్‌యాదవ్, రైతులు చింతకాయల బాలయ్య, బొంకూరు సాయిరెడ్డి, కొల్లురు చిన్న మల్లప్ప, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దార్ బుచ్చయ్య

# భవిషత్‌లో ప్రభుత్వ పాఠశాలలదే పైచేయి : డిఇవో సుశిందర్‌రావు

**యాచారం, జనవరి4, ప్రభాతవార్త :** భావితరాల వారికి నిర్మాణాత్మకమైన బాటలు వేయాలంటే ఉపాధ్యాయులు నైపుణ్యమైన బోధనలు చేపట్టాలని జిల్లా విద్యాఅభివృద్ది అధికారి సుశిందర్‌రావు తెలిపారు. బుదవారం యాచారం మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎంఇవో వెంకట్‌రెడ్డి, ఎంఎన్‌వో రాందాస్ అద్వర్యంలో మండల స్థాయి భోదన అభ్యాసన సామాగ్రి మేళ ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. కార్య క్రమానికి బిఎన్‌రెడ్డి ట్రస్టు చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి సహకారంతో ఏర్పాట్లు చేశారు. ముందుగా ఎంపిపి కొప్పు సుకన్య భాష పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రదర్శనను రిబన్ కత్తిరించి ప్రారంభించారు. అనంతరం ఉపాధ్యాయులతో కలిసి పాఠ్యసామాగ్రిని తిలకించారు. డిఇవో సుశిందర్‌రావు ముఖ్యఅతిథులుగా హాజరై ప్రధర్శనలను తిలకించి అనతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు నిరంతరం విధ్యార్థులని అభ్యసనలో ఎల్లప్పుడు కోత్త కోత్త అంశాలను అభ్యసించాలని సుచన చేశారు. విధ్యార్థులు మంచి ప్రవర్ధనలో నడవాలంటే ఉపాధ్యాయుల పాత్ర కీలకమని అన్నారు. ఉపాధ్యాయులు విధ్యార్థుల ఉత్తమ మద్యమ అదములను గుర్తించి భోదనలు చెపట్టాలని అన్నారు. విధ్య అభ్యసలో చిన్న పెద్ద అనే బేదం లేదని విధ్యార్థుల నుండి కూడ కోన్ని విషయాలు తెలుసుకోవచ్చని అన్నారు. ఉపాధ్యా సంఘాల వారు సంఘం గురించి కాకుండా విద్యార్థుల భవిషత్ పై ప్రత్యేక శ్రద్ద చూపించి మేరుగైన ఫలితాలకు కృషి చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా చెపట్టిన టిఎంఎల్ కార్యక్రమంలో యాచారంలో 10 అంశాలు ప్రత్యేక సంతరించుకుందని కోనియాడారు. కుర్మిద్ద పాఠశాలలో గతంలో సందర్శించినప్పుడు పాఠ్యాంశ అభ్యసన పరికరాలు ఎన్నో రకాలు చెప్పక ముందు తయ్యారు చేశారని అట్టి విషయం తనకు ఎంతగానో సంతృప్తి లభించిందన్నారు. ఉపాధ్యాయులు తమ తీసుకున్న జీతభత్యలకు ప్రతిఫలంగా భోదనలు చెపట్టాలని ప్రైవేటుకు దీటుగా ఫలితాలు సాధించాలని అదేశించారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఉన్న 31 ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలలోని ఉపాధ్యాయులు ఉత్తమంగా ప్రధర్శనులు చేసిన వారికి బహుమతులు అందజేశారు. కుర్మిద్ద పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు వెంకటాచారి ఏర్పాటు చేసిన నాగార్జునసాగర్ ప్రాజెక్టు విధ్యుత ఉత్పత్తి చాల అకర్షినియంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కంబాలపల్లి ఉదయశ్రీ, నోడల్ అధికారులు జ్యోతి రెడ్డి, రాజేందర్‌గౌడ్, సురేష్, ఉపాధ్యాయులు కోంగర జంగయ్య, కోందాపురం జంగయ్య, శ్రీనివాస్‌నాయక్, కట్టేల జగదీష్, సలవాల నర్సింహ్మా, అంజనేయులు, ధార ప్రభు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు ఉపాధ్యాయినిలు గ్రామస్తులు, విధ్యార్థులు పాల్గోన్నారు.



పాఠ్యసామాగ్రిని తిలకిస్తున్న డిఇవో, ఎంఇవో, సర్పంచ్, బిఎన్‌రెడ్డిట్రస్టుచైర్మన్

## అంధులు సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి



**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** ప్రపంచవ్యాప్తంగా అంధులు సైతం విద్య ద్వారా సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలనే ఏకైక లక్ష్యంతో లూయిస్ అంధుల కొరకు లిపిని కనిపెట్టారని అందుకే ఆయన పేరు మీదుగా బ్రెయిలీ లిపి అని పేరు వచ్చిందని జిల్లా మహిళా శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల శాఖ అధికారిని లలితకుమారి అన్నారు. బుధవారం లూయీ బ్రెయిలీ 214వ జయంతి సందర్భంగా స్థానిక డిపిఆర్‌పి భవనం మద్గుల్ చిట్టెంపల్లిలో ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి లలిత కుమారితో పాటు ఐసిడిఎస్ చైల్డ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్లు కృష్ణ వేణి, ప్రియదర్శిని, జయరాం నాయక్, వెంకటేశ్వరమ్మ, రేణుక, కాంతరావు, డిఆర్‌డిఎడిపి ఎం.నర్సింలు, దివ్యాంగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లలిత కుమారి మాట్లాడుతూ... అంధులకు ప్రభుత్వం తరపున సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అదే విధంగా లూయిస్ బ్రెయిలీ 214వ జన్మదిన వేడుకల్లో మనమందరం భాగస్వామ్యం కావడం చాలా గొప్ప విషయమని అన్నారు. లూయిస్ బ్రెయిలీ ఒక గొప్ప మానవతావాది అని ప్రపంచవ్యాప్తంగా అంధులు సైతం విద్య ద్వారా సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలనే ఏకైక లక్ష్యంతో లూయిస్ అంధుల కొరకు లిపిని కనిపెట్టారన్నారు. అందుకే ఆయన పేరు మీదుగా బ్రెయిలీ లిపి అని పేరు వచ్చిందన్నారు. అంధులుకు ఈ లిపి ద్వారానే విద్య ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతుందని అన్నారు. జిల్లాలోని దివ్యంగులకు ప్రభుత్వం తరపున అంధులకు ఉపయోగపడే పరికరాలను ఉచితంగా అందివ్వడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా అర్హులైన వారికి స్టిక్స్, వినికిడి మిషన్లు అందజేశారు.

## పంచాయతీ పనులను పరిశీలించిన డీపీఓ తరుణ్‌కుమార్



పర్సాపూర్‌లో నర్సరీని పరిశీలిస్తున్న డీపీఓ

**కొడంగల్, జనవరి 4ప్రభాతవార్త**

మండల పరిధిలోని పర్సాపూర్ గ్రామంలో కొనసాగుతున్న పంచాయతీ పనులను జిల్లా పంచాయతీ అధికారి(డీపీఓ) తరుణ్‌కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం గ్రామంలో పారిశుద్య పనులు, ప్రకృతి వనం తదితర పనులను పరిశీలించారు. అలాగే క్రిమిటోరియం, నర్సరీల పెంపకం తదితర పనులను పరిశీలించి సంభందిత అధికారులకు పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రతి గ్రామంలో పారిశుధ్య పనులను చేపడుతు స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు కృషి చేయాలన్నారు. అలాగే గ్రామాల్లో పచ్చదనం ఉట్టిపడేలా ముమ్మరంగా మొక్కలు నాటి వాటి సంరంక్షించేందుకు కృషి చేయాలన్నారు. అంతకుముందు గ్రామ సర్పంచ్ సయ్యద్ అంజద్ డీపీఓను శాలువా, పూలమాలతో సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ అంజద్, ఎంపీఓ శ్రీనివాస్, ఏపీఓ రాములు, టీఏ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి కల్పన, ఉప సర్పంచ్ మొగులప్ప, ఎంపీటీసీ గోవిందమ్మ, ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టేంట్ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## ఫిజియో థెరపిస్ట్ ఉద్యోగ భర్తీకి దరఖాస్తుల స్వీకరణ

**వికారాబాద్, జనవరి 04, ప్రభాతవార్త:** జిల్లాలోని వైద్య, ఆరోగ్య శాఖలో పాలియేటివ్ కేర్ కోసం ఒక ఫిజియో థెరపీస్ట్ ఉద్యోగ భర్తీ కి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి పాల్వాన్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బ్యాచిలర్ ఆఫ్ ఫిజియో థెరపీ నందు గుర్తింపు పొందిన విశ్వ విద్యాలయం నుంచి డిగ్రీ పొంది, తెలంగాణ పార మెడికల్ బోర్డ్ నుంచి నమోదు చేయించుకొని ఉన్నవారు ఈ పోస్టునకు అర్హులని పేర్కొన్నారు. ఈ విషయమై జిల్లా వైద్యా ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో గురువారం ఇంటర్వ్యూలు నిర్వహించన్నుట్లు తెలిపారు. ఆసక్తిగల నిరుద్యోగ అభ్యర్థులు సరైన ధృవపత్రాలతో హాజరు కావాలని ఆయన కోరారు.

## పాఠశాలలో తరగతి బోధన పరిశీలిన



బోదన పరిశీలిన జరుపుతున్న నోడల్ అధికారి

**దోమ. జనవరి 4 ప్రభాతవార్త :** మండల పరిధిలోని దొంగయెన్కెపల్లి గ్రామ పాఠశాలలో ఫౌండేషన్ లిటరసిఅండ్ న్యూమరసి కార్యక్రమంలో భాగంగా బుధవారం పాఠశాలలో తరగతిగదిలో బోదన పరిశీలించారు. ఈసందర్భంగా నోడల్ అధికారి నర్సిములు మాట్లాడుతూ విద్యార్థుల సామార్థ్యాలను పరిశీలించి ప్రశ్నించి ప్రగతిని తెలుసుకోవడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు చదవడం, రాయడం వచ్చినట్లయితే మిగితా విషయాల పట్ల అభ్యసనాన్ని మెరుగుపరుచుకోవాలని అన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు, ప్రగతిని సాధించుటకు ఉపయెగపడుతుందని తెలిపారు. పాఠశాల బోదనపై సంతృప్తి వ్యక్తం చేశారు.

## వ్యక్తిగత గోప్యత హక్కును భంగపరుస్తున్న టీఆర్ఎస్ సర్కార్..

### -బీఎస్పీ జిల్లా అధ్యక్షులు క్రాంతికుమార్

**వికారాబాద్, జనవరి 04, ప్రభాతవార్త:** భారత రాజ్యాంగం కల్పించిన వ్యక్తిగత గోప్యత హక్కును టీఆర్ఎస్ ప్రభుత్వం భంగపరుస్తుందని బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు గోర్లకాడి క్రాంతి కుమార్ బుధవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎస్, ప్రవీణ్‌కుమార్ టీఆర్ఎస్ ప్రభుత్వ అసమర్థ పాలనను ఎండగడుతున్నందుకు ఆయన ఫోన్ ట్యాపింగ్ చేశారని మండిపడ్డారు. భారత రాజ్యాంగం ఇచ్చిన వ్యక్తిగత గోప్యత హక్కు నకు విరుద్దంగా ప్రభుత్వం చేస్తున్న ఈ నేరంపై సుప్రీంకోర్టు న్యాయమూర్తితో ఉన్నత స్థాయి విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం తాము ట్యాపింగ్ చేయలేదని వగల మారి మాటలు చెబితే..ఎవరు హ్యాక్ చేస్తున్నారో ప్రభుత్వమే తేల్చాలని పేర్కొన్నారు. లిక్కర్ స్కామ్ గురించి మాట్లాడినందుకే ఫోన్ ట్యాపింగ్ చేశారా, బీసీ ల వాటా తేల్చుమన్నందుకు ఫోన్ ట్యాప్ చేశారో బహిరంగంగా చెప్పితీరాలని పేర్కొన్నారు. ఫోన్ ట్యాప్ చేస్తున్నది బిసి, ఎస్సి, ఎస్టి, మైనారిటీల రిజర్వేషన్లు పెంచమన్నందుకా..ఎందుకోసం ఫోన్ ట్యాప్ చేస్తున్నారో నిగ్గుతేల్చాలని డిమాండ్ చేశారు. అన్యాయం పై ప్రశ్నించే గొంతుకను అపాలన్న ప్రభుత్వ ఆలోచన మానుకోవాలని, ఇలాంటి దుశ్చర్యలకు టీఆర్ఎస్ ప్రభుత్వం పాల్పడితే ఊరుకునే ప్రసక్తి లేదని ఆయన హెచ్చరించారు.

## పర్యవేక్షణ తప్పనిసరి



చౌదరిగూడలో నర్సరీని పరిశీలిస్తున్న ఎంపిడిఓ మహేష్‌బాబు

**జిల్లెడు చౌదరిగూడ, జనవరి 04,(ప్రభాతవార్త):**
ప్రస్తుతం గ్రామాల్లో చేపడుతున్న నర్సరీ పనులపై సంబంధిత అధికారుల పర్యవేక్షన తప్పని సరిగా ఉండాలని ఎంపిడిఓ మహేష్‌బాబు అన్నారు. బుదవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఇంద్రానగర్, చౌదరిగూడ గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న నర్సరీలను, గ్రామాల్లో చేపట్టిన పారిశుధ్య పనులను ఆయన పరిశీలించారు. గ్రామాల్లో ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు చేపట్టి గ్రామాలను సుందరంగ తీర్చిదిద్దాలని అన్నారు. నర్సరీలలో మట్టి ప్యాకెట్లు నింపె పనులు పూర్తి చేసి మొక్కలు పెంచె పనులు ప్రారంబించాలని ఆయన పెర్కోన్నారు. గ్రామాలకు కావాల్సిన విత్తనాలను కొనుగోలు చేసి నర్సరీలలో పెంచాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ లక్ష్మారెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ ఉమావతి, రాజు తదితరులు ఉన్నారు.

### ఇంటి నిర్మాణానికి ఉప్పల ట్రస్ట్ సాయం

**తలకొండపల్లి జనవరి4,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని గట్టుఇప్పపల్లి గ్రామానికి చెందిన బంగారుగడ్డ అలివేల,శివయ్యల ఇంటి ఫినిషింగ్ కోసం జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సిమెంట్ ఇప్పించారు.ఈ సందర్భంగా ఆ నిరుపేద కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్‌కు దన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లలిత జ్యోతయ్య,మండల కో ఆప్షన్ సభ్యుడు ఎండి ఇమ్రాన్,సింగల్ విండో డైరెక్టర్ కటికల శేఖర్ యాదవ్,గ్రామపంచాయతీ వార్డు సభ్యులు పద్మ విటల్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

### మనిషా మృతదేహనికి నివాళులర్పించిన ఎమ్మెల్సీ,జడ్పిటిసి

**తలకొండపల్లి జనవరి4,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండలం చుక్కాపూర్ గ్రామానికి చెందిన పాండయ్య చిన్న కూతురు నోముల మనిషా కర్మన్ ఘట్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో బాబుకు జన్మనిచ్చింది.తర్వాత ఆమె ఆరోగ్యం సహకరించక మెరుగైన వైద్యం కోసం యశోద ఆసుపత్రిలో చేర్పించగా రాత్రి చనిపోవడంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి,జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ బడంగ్ పేటలోని వారి నివాసానికి వెళ్లి ఆమె మృతి మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం చెప్పారు.

### తీగల అనితహరినాథ్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన శ్రీనివాస్ యాదవ్



తీగల అనితహరినాథ్ రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న శ్రీనివాస్ యాదవ్

**తలకొండపల్లి జనవరి4,ప్రభాతవార్త :**
నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ తీగల అనితహరినాథ్ రెడ్డిని ,రాష్ట్ర పంచాయతీరాజ్ చీఫ్ ఇంజనీర్ సంజీవ్ రావును బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ....తలకొండపల్లి మండలానికి జిల్లా పరిషత్ నుంచి అధిక నిధులు కేటాయించి అభివృద్ధికి సహకరించాలన్నారు.మండలంలో మిగిలిపోయిన రోడ్డు,ప్రభుత్వ భవనాలు,బిసి రోడ్డుకు అధిక నిధులు మంజూరు చేయాలని ఆమెకు విన్నవించారు. అనంతరం రాష్ట్ర చీఫ్ ఇంజనీర్ పంచాయతీరాజ్ సంజీవరావును కలిసి శాలువా పూలమాలతో సన్మానించారు.అనంతరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## అయ్యప్పదివ్యరూపం..జ్ఞానకాంతి దీపం

**-స్వాములకు అన్నదానం చేసిన విద్యాకమిటీ చైర్మన్**



అన్నదాన ప్రభువు జాంగారి రాములు కుటుంబ సభ్యులను సన్మానించిన ఆలయ కమిటీ

**నందిగామ జనవరి 4,ప్రభాతవార్త :**
నందిగామ మండలంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో బుధవారం హైస్కూల్ విద్యాకమిటీ చైర్మన్ జాంగారి రాములు అయ్యప్ప స్వాములకు అన్నదానం చేశారు.అంతకుముందు జాంగారి రాములు కుటుంబ సభ్యులు అత్యంత భక్తిశ్రద్ధలతో అయ్యప్పకు పూజలు చేశారు.ఈ సందర్భంగా విద్యాకమిటీ చైర్మన్ రాములు మాట్లాడుతూ... కఠిన ఉపవాస దీక్షలో కొనసాగుతున్న స్వాములకు అన్నదానం చేయడం తమ పూర్వ జన్మ సుకృతమన్నారు.అందరికి మంచి జరగాలని అయ్యప్పను వెడుకున్నారు.అన్నదాన ప్రభువు జాంగారి రాములను ఆలయ కమిటీ నిర్వాహకులు పూలమాల వేసి శాలువాతో సన్మానించారు.ఈ వేడుకలో గురుస్వామి బి.సుదర్శన్ గౌడ్,పరమేశ్వరప్ప, హైస్కూల్ హెడ్‌మాస్టర్ ఎ.వి దినేష్,బి.జంగయ్య గౌడ్,చించోటి కృష్ణ గౌడ్,బి.కృష్ణ యాదవ్,రాములు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లా అధికారికి అభినందన సన్మానం

**ఆమనగల్లు, జనవరి04, ప్రభాతవార్త:**
ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు ప్రభుత్వం పర్మినెంట్ చేస్తున్నదని ఆమనగల్లు పిఎసిఎస్ చైర్మన్, డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేశ్‌గుప్త హర్షం వ్యక్తం చేశారు. దశాబ్దాలుగా వీరు కాంట్రాక్టు ఉద్యోగం చేస్తున్నా ఇంతకు ముందు ఏ ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదని, తెలంగాణ రాష్ట్ర సర్కారు వీరికి అండగా నిలిచి ఉద్యోగాలను పర్మినెంట్ చేసేందుకు కసరత్తు ప్రారంభించిందని కొనియాడారు. బుధవారం రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కాంప్లెక్స్‌లో జిల్లా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధికారిని దాత్రిదేవిని కలుసుకుని గంప వెంకటేశ్‌గుప్త అభినందనలు తెలిపారు. అనంతరం తెలంగాణ ప్రభుత్వ పనితీరుపై ప్రశంసల జల్లు కురిపించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ అన్ని వర్గాలకు సముచిత న్యాయం చేస్తున్నాడని కొనియాడారు. గంప వెంట ఆమనగల్లు పిఎసిఎస్ సిఈఓ గోరటి దేవేందర్ తదితరులు ఉన్నారు.



అధికారిణి దాత్రిదేవిని సన్మానిస్తున్న డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేశ్‌గుప్త

## అక్రమార్కులతో అధికారుల కుమ్మక్కు...

**-దిక్కుతోచని పరిస్థితుల్లో వ్యాపారస్తులు**
**-జేపీ దర్గాలో చిరువ్యాపారుల దుకాణాల తొలగింపుపై కొనసాగిన ఆందోళన**
**-అధికారులపై చర్యలకు న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తాం**



ఆందోళన చేస్తున్న సీపీఐ నాయకులు, బాధితులు

**కొత్తూర్, జనవరి 4, ప్రభాతవార్త :**
కొత్తూర్ మండలంలోని ఇన్ముల్‌నర్వ గ్రామం జెపి దర్గాలో ఉపాధి పొందుతున్న వ్యాపారులకు ఎలాంటి నోటీసులు లేకుండా కూల్చివేసి, క్రషర్ యాజమాన్యం డైరెక్షన్‌లో సీసీరోడ్డు నిర్మాణంపై సీపీఐ నేత పానుగంటి పర్వతాలు ధ్వజమెత్తారు. బుధవారం జేపీ దర్గాలో కూల్చివేతలపై సీపీఐ రాష్ట్ర నాయకులు పానుగంటి పర్వతాలు అండగా నిలిచారు. గ్రామపంచాయతీ తీర్మాణం లేదు, వక్ఫ్ బోర్డు అనుమతులు లేవు, పంచాయతీరాజ్ అనుమతులు లేకుండానే రోడ్డు ఎలా వేస్తారని మండిపడ్డారు. జహంగీర్ పీర్ దర్గాలో ప్రైవేట్ వ్యక్తులు వేసిన సీసీ రోడ్డు నిర్మాణం పూర్తిగా క్రషర్ యజమాన్యానిదేనని, వారికి కొత్తూర్ పోలీసులు పూర్తిస్థాయిలో వత్తాసు పలికి రోడ్డు వేయించారని సీపీఐ నేత పానుగంటి పర్వతాలు ఆరోపించారు. బుధవారం జహంగీర్ పీర్ దర్గాలో బాధితులకు అండగా ఆందోళన చేపట్టారు. ఇన్ముల్‌నర్వ గ్రామ సర్పంచ్ అజయ్ మిట్టునాయక్, పానుగంటి పర్వతాలు బాధితులతో కలిసి ఆందోళన చేశారు. సిద్దాపూర్ జేపీ దర్గా రోడ్డులో పకడ్బందీగా ఓ పతకం ప్రకారం యాజమాన్యం తమ టిప్పర్ల రవాణకు అనువుగా ఉండేందుకు సీసీ రోడ్డును నిర్మించారని ఇది అందరికి తెలిసిన బహిరంగ రహస్యమని పర్వతాలు విమర్శించారు. ప్రభుత్వ అధికారుల జోక్యం లేకుండా ప్రభుత్వ స్థలంలో రోడ్డును ఎలా వేస్తారని ప్రశ్నించారు. గ్రామపంచాయతీ తీర్మాణం లేదని, పంచాయతీరాజ్ శాఖ అనుమతి లేదు, వక్ఫ్ బోర్డు అనుమతి లేకుండా రోడ్డును ఎలా నిర్మిస్తారని ఎవరి స్వార్థం కోసం ఈరోడ్డు వేశారని నిలదీశారు. యాజమాన్యంతో కొత్తూర్ పోలీసులు కుమ్మక్కై ఈ తతంగం నడిపించారని ఆరోపించారు. దీనిపై అధికారులు చర్యలు తీసు కోకపోతే కోర్టుకు వెళ్తామని హెచ్చరించారు. సదరు అధికారులు చేసిన తప్పిదాలపై ఖచ్చితంగా చర్యలు జరుగతాయని ధీమా వ్యక్తం చేశారు. తాము అభివృద్ధికి వ్యతిరేకం కాదని ఏది జరిగిన ప్రభుత్వ నియమ నిబంధ నలకు అనుగుణంగా జరగాలన్నారు. దర్గా వ్యవహారాల్లో క్రషర్ యాజమాన్యం డైరెక్షన్‌లోనే పోలీ సులు ప్రజలను అక్రమంగా పోలీస్‌స్టేషన్‌లో నిర్భందించి మరి ఇక్క ఉపాధి ధ్వంసం చేశారని పర్వతాలు ఆరోపించారు. కూల్చివేతలను అడ్డుకున్న కృష్ణ అనే వ్యక్తిని 5గంటల పాటు కొత్తూర్ పోలీస్‌స్టేషన్‌లో కూర్చోబెట్టారన్నారు. అక్రమ నిర్బంధాలు, భయబ్రాంతులకు గురి చేసి పోలీసులు యాజమాన్యంతో కుమ్మక్కయ్యారని పానుగంటి పర్వతాలు తీవ్ర ఆరోపణలు చేశారు.

## దశల వారీగా అన్ని వీధులలో సిసి రోడ్ల నిర్మాణం

**ఆమనగల్లు, జనవరి03, ప్రభాతవార్త:**
ప్రజావసరాలను గుర్తించి వాటిని తీర్చడమే మున్సిపాలిటీ ధ్యేయంగా ముందుకు సాగుతుందని చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్ చైర్మన్ భీమనపల్లి దుర్గయ్యలు అన్నారు. మున్సిపాలిటీలోని అన్ని వార్డులకు సమాన ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి పరుస్తామని వారు వివరించారు. జాతీయ ఓబిసి కమీషన్ మాజీ సభ్యుడు, బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు తల్లోజు ఆచారితో కలిసి బుధవారం పురపాలకలోని 13వ వార్డులో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ. 15లక్షలతో 263 మీటర్ల పొడవున నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులకు వారు భూమిపూజ చేసి ప్రారంభించారు. అనంతరం ఆచారితో కలిసి రాంపాల్‌నాయక్, దుర్గయ్యలు మాట్లాడుతూ ప్రజాసమస్యల పరిష్కారమే పాలన కొనసాగిస్తున్నామన్నారు. అంతర్గత మురుగు కాల్వలు, సిసి రోడ్ల నిర్మాణం వేగవంతంగా చేపడుతున్నామని, ఇప్పటికే పలు వార్డులలో నూతన సిసి రోడ్లు నిర్మించామని చెప్పారు. పారిశుద్ధ్య చర్యలు, వీధిలైట్ల నిర్వహణ భేషుగా చేపడుతూ జాతీయ స్థాయిలో గుర్తింపు పొంది ఆమనగల్లు మున్సిపాలిటీకి అవార్డులను సాధించినట్లు వారు తెలిపారు. మున్సిపాలిటీ అభివృద్ధిలో ప్రజలు సైతం భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. రాబోవు రోజులలో అన్ని వార్డులలో పర్యటించి సమస్యలను గుర్తిస్తామన్నారు. వీధులలో చెత్త చెదారం వేయకుండా మున్సిపాలిటీ వాహనాలను వినియోగించుకోవాలని కోరారు. స్వచ్ఛ భారత్ -స్వచ్ఛ ఆమనగల్లు అనే నినాదంతో ముందుకు సాగాలని చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్ చైర్మన్ భీమనపల్లి దుర్గయ్యలు ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు చెక్కాల లక్ష్మణ్, గోరటి జ్యోతినర్సింహ్మా, విక్రమ్ రెడ్డి, బైకని యాదమ్మశ్రీశైలంయాదవ్, చెన్నకేశవులు, దుద్దు కృష్ణయాదవ్, సుందూరి ఝాన్సిచంద్రశేఖర్, కోఆప్షన్‌మెంబర్లు మేడిశెట్టి శ్రీధర్, గజ్జె యాదమ్మ, ఫర్వీన్‌హమీద్, కాలనీవాసులు గాజుల శ్రీను, విడియాల రవి, కంచరి నాగభూషణం, పాండయ్య, లక్ష్మయ్య, చంద్రశేఖర్‌రెడ్డి, యాదయ్య, శ్రీనివాస్, శ్రీను, గాజుల సత్యనారాయణ, చుక్క వెంకటయ్య తదితరులు ఉన్నారు.



13వ వార్డులో ఆచారితో కలిసి సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న చైర్మన్ రాంపాల్, వైస్ చైర్మన్ దుర్గయ్య

## యువత విద్యతో పాటు కళల్లో రాణించాలి : ఎమ్మెల్యే ఆనంద్



విద్యార్థులకు బహుమతి ప్రధానం చేస్తున్న ఎమ్మెల్యే ఆనంద్

**వికారాబాద్, జనవరి 04, ప్రభాతవార్త:**
యువత విద్యతో పాటు కళల్లో రాణించాలని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలు పురస్కరించుకొని జిల్లా స్థాయి జానపద నృత్యాలు, జానపద గేయాలు, కబడ్డి, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య తిథిగా హాజరై ప్రసంగించారు. స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకొని యువత చదువుతో పాటు సాంస్కృతిక రంగంలో రాణించాలని అన్నారు. యువజన ఉత్సవాలలో జిల్లాస్థాయి పోటీలలో ఎంపికైన విజేతల ు రాష్ట్రస్థాయిలో పాల్గొనుటకు అవకాశం కల్పిస్తారని, రాష్ట్రస్థాయిలో గెలుపొందిన వారిని జాతీయ స్థాయిలో పాల్గొనుటకు అవకాశం కల్పిస్తారని తెలిపారు. విద్యార్థులు చేసిన జానపద నృత్యాలు, జానపద గేయాలు సభికులను ఆకట్టుకున్నాయి. పోటీలలో గెలు పొందిన యువతి, యువకులకు ఎమ్మెల్యే చేతులమీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ విజయ్‌కుమార్, జిల్లా యు వజన క్రీడల శాఖ అధికారి హన్మంత్ రావు, జడ్పీ సీఈఓ జానకి రెడ్డి, నెహ్రూ యువ కేంద్ర యూత్ ఆఫీసర్ ఐజయ్య తదితరులు పాల్గొన్నారు.

## మంగళి చెరువులో నీటిని వదలొద్దని తహసీల్దార్‌కు వినతి

**కొందుర్గు, జనవరి 4, (ప్రభాతవార్త) :**
మంగళి చెరువులోకి నీటిని వదలొద్దని పలు గ్రామాల రైతులు తహసీల్దార్ రమేష్‌కుమార్‌కు బుధవారం లిఖితపూర్వకంగా వినతిపత్రం అందజేశారు. భూగర్భ జలాలను పెంచాలనే సదాశయంతో రాష్ట్ర ప్రభుత్వం మిషన్ కాకతీయ పథకం ద్వార మంగళి చెరువుకు మరమ్మత్తు చేసిందని అప్పటి నుంచి తమ వ్యవసాయ బోర్లలో నీటి మట్టం పెరగటంతో బోర్లు నీటిని బాగా పోస్తున్నాయని దాంతో వ్యవసాయం మంచిగా చేసుకొని జీవనం కొనసాగిస్తున్నామని రైతులు వివరించారు. కొందరి స్వార్థ ప్రయోజనాల కోసమే మంగళి చెరువులోని నీటిని దిగువకు వదిలి వేయాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపిస్తూ ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు. ఒకవేళ మంగళి చెరువులో నీటిని వదిలిపెడితే తమ వ్యవసాయ బోర్లలో నీటి మట్టం తగ్గిపోయి మళ్లీ గతంలో మేము అనుభవించిన కష్టాలే పునఃరావృతం అవుతాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి మంగళి చెరువులో నీరును దిగువకు వదలకుండా చూడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మంజులగౌడ్, నాయకులు బలవంత్‌రెడ్డి, జనార్ధన్ గౌడ్, బోయ ఆశోక్, రైతులు దేపల్లే మల్లేష్, రాంరెడ్డి, ఇస్తారి నర్సింలు, జంగయ్య, యాదయ్య, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న వివిధ గ్రామస్థులు

## ఎస్‌బిపల్లిలో అయ్యప్ప మహాపడిపూజ



అయ్యప్ప పడిపూజలో పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు

**కొత్తూర్, జనవరి 4, ప్రభాతవార్త :**
కొత్తూర్ మండలంలోని ఎస్‌బిపల్లి గ్రామంలో బుధవారం అయ్యప్ప మహాపడి పూజ ఘనంగా భారీ ఎత్తున్న నిర్వహించారు. ఈకార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ పాల్గొన్ని అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతనతో మెలగాలని, అయ్యప్ప స్వామి దీక్ష ఎంతో కఠినమైందన్నారు.అయ్యప్పమాల ధరించి 41రోజుల పాటు మండలి పూజ చేయడం గొప్ప విషయమన్నారు. అయ్యప్ప స్వామి దీక్ష చేయడం వలన ఆధ్యాత్మికతతో పాటు మానసిక ప్రశాంతతతో శరీర రోగాలకు దూరంగా ఉండడానికి దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు మహేందర్, సత్యనారాయణ, గురుస్వామి కృష్ణయ్య, నాయకులు నరసింహ, అంబటి నరసింహ, లక్ష్మయ్య, జె.శ్రీశైలం, బాలకృష్ణ, కుమ్మరిగూడ రవీందర్, సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

### ఉపాధి అవకాశాలపై అవగాహన శిబిరం

**కడ్తాల్, జనవరి 04, ప్రభాతవార్త:**
కడ్తాల్ మండల నిరుద్యోగ యువతీ, యువకులకు ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉపాధి కల్పనకై అవగాహన శిబిరాన్ని గురువారం నిర్వహిస్తున్నట్లు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి పేర్కొన్నారు. అవగాహన శిబిరానికి మండలంలోని అన్ని గ్రామాల యువతీ, యువకులు తప్పక హజరై యువత అభిప్రాయాల సేకరణ ఉపాధి కల్పనకై మీ ఆలోచన.. మా కార్యాచరణ కార్యక్రమాన్ని కడ్తాల్‌లోని గూడురు చెన్నకేశవరెడ్డి ఫంక్షన్‌హాల్‌లో నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని నిరుద్యోగ, యువతీ యువకులు హజరు కావాలన్నారు.

### ప్రతి ఒక్కరూ బీమా చేయించుకుని ధీమాగా ఉండాలి

**-షాబాద్ ఎస్‌బీఐ మేనేజర్ సరస్వతి**



మృతుడి భార్య భారతమ్మకు నగదును అందజేస్తున్న బ్యాంక్ మేనేజర్ సరస్వతీ

**షాబాద్, జనవరి 4, ప్రభాతవార్త :**
ప్రతి ఒక్కరు ప్రధానమంత్రి జీవనజ్యోతి, ప్రధానమంత్రి సురక్షభీమాను చేయించుకుని ధీమాగా ఉండాలని షాబాద్ ఎస్‌బిఐ మేనేజర్ సరస్వతీ తెలిపారు. ఎల్గొండగూడ గ్రామానికి చెందిన భూర్గుల యాదయ్య సురక్ష భీమా యెజన కింద రూ.20లతో బీమా చేశారు. అతను విద్యుదాఘతంతో మృతి చెందడంతో అతని భార్య భారతమ్మకు రూ.2లక్షలు నగదును బుధవారం అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... ప్రధాన మంత్రి జీవనజ్యోతి సంవత్సరానికి రూ.136- ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన సంవత్సరానికి రూ.20లు చెల్లించాలన్నారు. ప్రతి ఒక్కరు భీమా చేయించుకుని ధీమాగా ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ ఫరూక్, బాలకృష్ణ, మధుసూదన్, అర్పితవి, శివపార్వతి తదితరులు ఉన్నారు.

### మృతుల అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

**దోమ.జనవరి ప్రభాతవార్త :**
దోమ మండల పరిధిలోని బ్రాహ్మన్‌పల్లి గ్రామానికి చెందిన వ్యక్తి మృతి చెందగా విషయం తెలుసుకున్న డిసిసిబి చైర్మెన్ బుయ్యని మనోహర్‌రెడ్డి ఆర్థిక సహాయం అందజేశారు.గ్రామానికి చెందిన సర్పని లక్ష్మయ్య మృతి చెందాడు.దింతో మనోహర్‌రెడ్డి అందుబాటులో లేనందున తన అనుచరుల ద్వారా 5000 చొప్పున అంత్యక్రియల కోసం కుటుంబసభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో దూల మల్లేశం, లక్ష్మారెడ్డి,ఎండి సలీం,శ్రీశైలం, బోయరవి,శివరాజ్,పవన్,మహేశ్,బోయ ఆనంద్,ఆకుల వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి న్యాయం చేయాలి



అధికారితో మాట్లాడుతున్న గిరిజన సంఘాల నేతలు

**ఆమనగల్లు, జనవరి04, ప్రభాతవార్త:**
గురుకుల పాఠశాల విద్యార్థి జీవన్‌నాయక్ కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలని నంగారా భేరి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు గణేశ్‌నాయక్ గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గన్యనాయక్ గిరిజన సంక్షేమ శాఖ గురుకులాల అడిషనల్ సెక్రటరిని కోరారు. బండగ్‌పేట్ మున్సిపాలిటీలోని నాదర్‌గుల్ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థి జీవన్ నాయక్ ఉరివేసుకుని చనిపోగా వీరు ప్రభుత్వ ం బాధ్యత తీసుకుని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. బుధవారం మృతుడు తండ్రి రమేశ్‌నాయక్, కాంగ్రెస్‌నాయకులు కృష్ణానాయక్‌తో కలిసి గిరిజన సంక్షేమ శాఖ గురుకులాల అడిషనల్ సెక్రటరి సర్వేశ్వర్‌ను కలుసుకుని వినతిపత్రం అందజేశారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థిక పరంగా ఆదుకోవాలని, కుటుంబంలో ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగం, గురుకుల స్కూల్ ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వెంటనే స్పందించిన అధికారి సర్వేశ్వర్ నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్‌తోపాటు ఆర్‌సిఓ నాగరాజుతో మాట్లాడి జీవన్ తండ్రి రమేశ్‌నాయక్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగం కల్పిస్తున్నట్లు నిర్ధారణ చేసినట్లు వారు తెలిపారు.

## బిజెపి,బిఆర్ఎస్ పార్టీలు గెలిస్తే వినాశనమే

**-బిఎస్పీ నందిగామ మండల ఇంచార్జీ ఎర్రోళ్ల జగన్**

**నందిగామ జనవరి4,ప్రభాతవార్త :**
కేంద్రంలో బిజెపి సర్కారు డిజిల్,పెట్రోల్,గ్యాస్ ధరలు పెంచారని ,రాష్ట్రంలో కెసిఆర్ సర్కారు నిత్యవసర వస్తుధరలు,కరెంట్,ఆర్టీసీ బస్ చార్జీలు పెంచి సామాన్యులపై మోయలేని భారం మోపాయని వచ్చే ఎన్నికలో బిజెపి=బిఆర్ఎస్ పార్టీలు గెలుస్తే వినాశనమే జరుగుతుందని నందిగామ మండల బిఎస్పీ ఇంచార్జీ ఎర్రోళ్ళ జగన్ విమర్శించారు.రాష్ట్రంలో ఏమి కొనెటట్టు లేదు..ఎమితినెటట్టు లేదని ధరల భారంతో సామాన్యులు బెంబెలు పడుతున్నారని ఆరోపించారు. సమస్యలపై ప్రశ్నించే గొంతుకలను అణచివేయడానికి కుట్రలు పన్నుతున్నారన్నారు.బహుజన రాజ్యాధికారం కోసం పాటు పడుతున్న తమ అధినేత ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ పోరాటాన్ని చూసి జీర్ణించుకోలేక పోతున్నారని,బిఎస్పికి పెరుగుతున్న జనాధరణ తట్టుకోలేక ఫోన్లు ట్యాప్ చేస్తున్నారని నేర పూరిత చర్యలకు పాల్పడుతున్న బిజెపి=బిఆర్ఎస్ ప్రభుత్వాల భరతం పట్టాలని పిలుపునిచ్చారు.బిఎస్పి పార్టీతోనే బడుగులకు పూర్తి న్యాయం జరుగుతుందన్నారు.

## అయ్యప్ప ఆశీస్సులు అందరికి కలగాలి

**-పూజల్లో పాల్గొన్న కేశంపేట జడ్పిటిసి తాండ్ర విశాల రెడ్డి**



నందిగామ అయ్యప్ప దేవాలయంలో పూజలు చేస్తున్న కేశంపేట జడ్పిటిసి తాండ్ర విశాల రెడ్డి, శ్రవణ్ రెడ్డి దంపతులు తదితరులు

**నందిగామ జనవరి4,ప్రభాతవార్త :**
అయ్యప్ప దేవాయనం అయ్యప్ప స్వామి ఆశీస్సులు దీవెనలు అందరికి ఉండాలని,ప్రజలందరూ ఆయురారోగ్యాలు,ఇష్టఐశ్వర్యాలు కలిగేలా దీవించమని కేశంపేట జడ్పిటిసి తాండ్ర విశాల రెడ్డి అయ్యప్పను వేడుకున్నారు.బుధవారం నందిగామ మండలంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.అన్నదానం మహాదానమని స్వాములకు అన్నదానం చేయడం పుణ్యకార్యమన్నారు.ఈ సందర్భంగా అన్నదానం చేసిన రాములను అభినందించారు.ఈ పూజల్లో తాండ్ర శ్రావణ్ రెడ్డి,జాంగారి లక్ష్మి, పూజ,కీర్తన,ఆశ ,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ ప్రబోధ ఆధ్యాత్మిక గ్రంథాలయం ప్రారంభం



గ్రంథాలయం ప్రారంభంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు

**కొత్తూర్, జనవరి 4, ప్రభాతవార్త :**
శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రభోధానంద యోగీశ ్వరుల దివ్య ఆశీస్సులతో ఎస్‌బిపల్లి గ్రామంలో బుధవారం ఉదయం 10గంటలకు నూతనంగా గ్రంథాలయాన్ని ప్రారంభించడం జరిగింది. కొత్తూర్ మండలంలోని ఎస్‌బిపల్లి గ్రామంలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక షాద్‌నగర్ కమిటీకి చెందిన సభ్యులు మన్నె మల్లేశ్, అంబటి వెంకటేష్, శ్యాంసుందర్ సభ్యుల ఆధ్వర్యంలో ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమానికి గ్రామ సర్పంచ్ అంబటి ప్రభాకర్ పాల్గొన్ని గ్రంథాలయాన్ని ప్రారంభింపజేశారు. అనంతరం సర్పంచ్ అంబటి ప్రభాకర్ మాట్లాడుతూ.... త్రైత సిద్ధాంతం ఆధారంగా శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు వ్రాసిన త్రైత సిద్ధాంత భగవద్గీత ఎంతో గొప్పదన్నారు. గురువు రచించిన 100 రకాల గ్రంథాలు ఎంతో గొప్ప జ్ఞానం కలవన్నారు. ఆ గ్రంథాలు అన్ని ఇక్కడ ఈ గ్రంథాలయంలో లభ్యమవుతాయన్నారు. ప్రతి ఒక్కరు గ్రంథాలయాన్ని ఉపయోగించుకోవాలన్నారు. సంపూర్ణ దైవ జ్ఞానం కోసం ప్రతి ఒక్కరు త్రైత సిద్ధాంత భగవద్గీతను చదవాల్సిన అవసరం ఉందన్నారు. ఈకార్యక్రమంలో దైవ జ్ఞాన సంబంధిత గ్రంథాలయం రావడం నిజంగా అదృష్టమన్నారు. అందరూ గ్రంథాలను చదివి జ్ఞానం పొందుతామని సంతోషం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో ఎమ్మె వెంకటయ్య, మన్నె మల్లేశ్, మన్నె లక్ష్మయ్య, మన్నె దేవేందర్, అంబటి నందు, అంబటి నవీన్, అంబటి వెంకటేష్, శ్యాంసుందర్, మల్లేష్, అంబటి గోపి, అంబటి రవి, అంబటి కృష్ణయ్య, మన్నె అర్జునయ్య, యాదయ్య, మహేందర్, లక్ష్మారెడ్డి, అంబటి శ్రీకాంత్, గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు.

### బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్

**తలకొండపల్లి జనవరి4,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండలం గట్టుఇప్పలపల్లి గ్రామపంచాయతీలో కరెంట్ షాట్‌తో ఎంగి అనిల్ మరణించారు.ఈ సందర్భంగా అనిల్ కుటుంబ సభ్యులను ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి పరామర్శించి అన్ని రకాలుగా అండగా ఉంటామని మనోధైర్యం చెప్పారు.అదే విధంగా ఐక్యత ఫౌండేషన్ ద్వారా 5వేల రూపాయలను ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఏదుల మహేష్ ముకురాల నరేందర్ ,గ్రామ పెద్దలు దేవిడ్, రాజశేఖర్,బాబు రెడ్డి,రత్నయ్య,ఫౌండేషన్ సభ్యులు భరత్ రెడ్డి,కిషన్,శీను,శివ జనార్దన్,తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్

